# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | JANUARY 2023 | NO. 02


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- మత్తయి 5 : 11-18.**

11. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు.
12. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.
13. మీరు లోకమునకు ఉప్పయి యున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు.
14. మీరు లోకమునకు వెలుగైయున్నారు, కొండమీదనుండు పట్టణము మరుగైయుండనేరదు.
15. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండువారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభముమీదనే పెట్టుదురు.
16. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి.
17. ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు, నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు.
18. ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పి పోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.

# ఆశీర్వదించబడిన నూతన సంవత్సరము....

## BLESSED NEW YEAR . . . 2023

సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకనియెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి. ఎఫెసీ... 4 : 31,32.

*Dr. A. Richard Samuel*

మనము నూతన సంవత్సరములో ప్రవేశించు ప్రతిసారి నూతన సంవత్సర తీర్మానాలను గురించి ఆలోచన చేయుదము. అయితే బాధకరమైన విషయమేమిటనగా, మనము గత సంవత్సరము ఏ తీర్మానాలు చేసుకున్నామో జ్ఞాపకము చేసుకొనుటకు కూడ ప్రయత్నము చేయము మరియు మనము ఎంతమట్టుకు వాటిని గ్రహించాము అని కూడ ఆలోచించము. అతిక్రమించుటకొరకే నూతన సంవత్సర తీర్మానాలు చేయబడతాయని ఎవరో ఒకరు తమాషాగా చెప్పారు.

నూతన సంవత్సర తీర్మానములను సజీవముగా ఉంచుట అనేది ఒక సమూహముతో కూడిన పని. యేసుచేత శిక్షణ పొందిన శిష్యులు ఆయన సిలువవేయబడిన సమయములో ఆయనను విడిచిపెట్టారు. ఆయన పునరుత్థానము తరువాత, గలిలయ కొండమీద కూడుకొనుమని యేసు తన శిష్యులకు చెప్పాడు. మత్తయి 28 : 16 వారు విధేయత చూపించారు అయితే ఆలస్యమైనప్పుడు, శిష్యులు వారి యొక్క స్వంత ఉద్యోగమును చేయుటకు తిరిగి వెళ్లారు- చేపలు పట్టుటకు. యోహాను 21 : 1-4 శిష్యులు మేడగదిలో ఉన్నప్పుడు పెంతెకొస్తు పండుగ దినమున పరిశుద్ధాత్మ దేవుడు వారిని దర్శించాడని మనము అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో చదువుకొంటాము. శిష్యులు బలపరచబడ్డారు మరియు అసాధారణమైన మార్పు వారిలో చోటుచేసుకోవడము మనము చూస్తాము. వారు సువార్తను ధైర్యముగా ప్రకటించు ప్రసంగీకులు అయ్యారు. మనము నూతన సంవత్సర తీర్మానములను గురించి ఆలోచిస్తున్నప్పుడు, దేవుని సహాయము లేకుండ నూతన సంవత్సరపు తీర్మానములను కూడ గైకొనలేమని మనము ఖచ్చితముగా గ్రహించవలసియున్నది.

...... తరువాయి భాగము 3వ పేజిలో

### ప్రతిధ్వనించు పిలుపు- యూట్యూబ్ ఛానెల్!
### పాస్టర్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో ప్రార్థన!!



మా సువార్త వర్తమానములు తమిళ బాషలో ప్రతిధ్వనించు పిలుపు అను మా యూట్యూబ్ ఛానెల్‌నందు ప్రతిరోజు ఉదయము 5 గంటలకు మరియు అన్ని ఆదివారములు ఉదయము 8.30 నిమిషములకు అప్‌లోడ్ అవుతాయి. అంతేకాకుండ మేము మా వర్తమానములను ఆంగ్లము మరియు హిందీ భాషలలో కూడ అతి త్వరలో అప్‌లోడ్ చేస్తాము. దయచేసి మా కొరకు ప్రార్థించుము మరియు మీ అభిప్రాయములను పంపించండి. ప్రతిధ్వనించు పిలుపు ప్రార్థనా భాగస్వామిగా ఈ విధముగా ప్రతి ఉదయము పాస్టర్ శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి వ్యక్తిగతముగా మీరు ప్రార్థన చేయగలరు.

– Mary, Christy Chinniah & B. Saran, Directors.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*



REACHING NATIONS



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran



**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858



**CORE LEADERS**
Bro. K. Puratchivendan
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah



**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call


## .... నీ ఆశ భంగము కానేరదు సామెతలు 23:18

ప్రభువునందు ప్రియులారా,

మేము మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో 2023 నూతన సంవత్సరపు శుభాకాంక్షలను మీకు తెలియజేయుచున్నాము. ఈ సంవత్సరములన్నియు మమ్ములను నడిపించిన మన ప్రభువైన దేవునికి మేము సమస్త ఘనత మరియు మహిమను ఇచ్చుచున్నాము!

ఎలా ఉన్నారు? మా హృదయములో నిజమైన భారముతో, మేము మీ కొరకు మరియు మీ అక్కఅకొరకు ప్రార్థనచేయుచున్నాము. మాతో వ్యక్తిగతముగా సంబంధము కలిగియున్న వారందరికొరకు మేము వ్యక్తిగతముగా ఫైల్స్ మరియు రిజిస్టర్లను నిర్వహించుచున్నాము మరియు ప్రతి ప్రార్థనా భాగస్వామి, విశ్వాస భాగస్వామి, చందా భాగస్వామి, జీవిత భాగస్వామి మరియు సువార్త భాగస్వామి అను మొదలగువారందరి కొరకు ఈ విధముగా చేయుచున్నాము. మీ కొరకు మరియు మీ పరిస్థితులకొరకు మా హృదయపూర్వకముగా మరియు పూర్ణ ఆత్మతో ప్రార్థన చేయుట అనేది మేము ఒక బాధ్యతగా తీసుకున్నాము. పెన్సిల్ ప్రార్థన చాప అని పిలువబడు ప్రత్యేక స్థలమును నేను ప్రార్థన కొరకు ప్రత్యేకముగా ఉంచుకున్నాను. ఇది నా వ్యక్తిగత గదిలో ఉన్నది ఈ పెన్సిల్ ప్రార్థన చాప దినములోని 24 గంటలు ప్రార్థన కొరకు సిద్ధముగా ఉంటుంది. మన ప్రభువైన దేవుడు మా ప్రార్థనలను అంగీకరించి మన అందరిని ఆశీర్వదించును. దేనికొరకు భయపడవద్దు. దేవుడు మనతో ఉన్నాడు. దేవుని పిల్లలు ఎదుర్కొను కష్టములు మరియు ఇబ్బందులు అను వాటి గురించి మేము బాగుగా ఎరుగుదుము. కాబట్టి, ధైర్యముగా ఉండుము. ప్రభువు ఈ నూతన సంవత్సరములో గొప్ప కార్యములు మీ జీవితములో చేయును. దేశమా, భయపడక సంతోషించి గంతులు వేయుము, యెహోవా గొప్ప కార్యములు చేసెను! యోవేలు 2:21.

మేము స్వతంత్ర సంఘములు మరియు పరిచర్యల గురించి కొంత వర్తమానమును పొందుకున్నాము. భవిష్యత్తులో భారతదేశములో అటువంటి పరిచర్యలకు కష్ట పరిస్థితులు ఎదురౌతాయని మేము అర్థము చేసుకున్నాము. కాబట్టి అటువంటి దేవుని సేవకులు చాలా జాగ్రత్తగా ఉండాలి మరియు ఈ పరిస్థితులలో ఏదైతే అవసరమో దానిని చేయవలసినవారైయున్నారు.

మీరు స్వతంత్రముగా ప్రభువును సేవించుచు ఉన్నట్లయితే మరియు ఏ సంస్థ క్రింద ఉండనట్లయితే, గుర్తింపు పొందిన ఆత్మసంబంధమైన సంస్థ క్రింద అధికారపూర్వకముగా వారితో సంబంధము కలిగియుండుము. మీరు ఇప్పటికే ఒక సంస్థ క్రింద ఉన్నప్పటికి, నాయకులతో బేధ అభిప్రాయములు కలిగియున్న కారణముగ వారితో సంబంధము లేకుండ జీవిస్తు ఉన్నట్లయితే, దయచేసి అపార్థములన్నిటిని తొలగించివేసుకొని మీ సంబంధములను సరిచేసుకొనుము. మీ నాయకులకు లోబడి మరియు వారితో సహకరిస్తు సంస్థలో మీ స్థాయిని స్థిరపరచుకొనుము. అంతేకాకుండ, విశ్వాసముతో సంబంధము లేకుండ మీ ఇరుగుపొరుగువారితో మంచి సంబంధము కలిగియుండుము. క్రిస్టమస్ కాలమున మీరు వారిని కేకు లేక ఫలములు అను బహుమానముతో వ్యక్తిగతముగా వారిని కలువుము మరియు మీ ఇరుగుపొరుగువారికి మీ ప్రేమను చూపించుము. దయచేసి ఈ సలహాను పాటించుము మరియు ఈ విషయములో ఏ మాత్రము నిర్లక్ష్యముగా ఉండకుము.

భవిష్యత్తులో, మీ పరిచర్య దేవుని నడుపుదలను మరియు మనుష్యుల దయను అక్కఅ కలిగియున్నది. ఇదిగో తోడేళ్ల మధ్యకు గొఱ్ఱలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను గనుక పాములవలె వివేకులును పావురములవలె నిష్కపటులునైయుండుడి. మత్తయి 10:16 మనము ఖచ్చితమైన మరియు శక్తివంతమైన న్యాయవాదులను మరియు అకౌంటెంట్లను మరియు బైబిల్ పండితులను కలిగియున్నాము వీరు మీరు దేవుని సేవను చేయుటకు సహాయము చేయుదురు.


**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ✪ BIBLECOR - Postal Courses (3 languages) ✪ Online Courses ✪ Theological Correspondence Courses (2 languages) ✪ Church Planting ✪ Nehemiah Bible Colleges ✪ Gospel Printing Press ✪ Great Commission Partners ✪ St. Paul's Matriculation School ✪ Crusades ✪ Community Development

మీరు వేదాంతపరమైన డిగ్రీ లేకుండ దేవుని సేవకుడిగా పూర్తిగా విశ్వాసముతో సేవచేయుచు ఉన్నట్లయితే, ఏలయనగా ప్రభువు తన పరిచర్యచేయుటకు మిమ్ములను పిలిచాడు కాబట్టి మీరు సేవచేయుచున్నట్లయితే, మీరు ఏదో ఒక బైబిల్ కళాశాలతో రెగ్యులర్ విధ్యార్థిగా లేక దూర విద్యా వ్యవస్థ ద్వార లేక కనీసము ఆన్‌లైన్ ద్వార విద్యను అభ్యసించి సర్టిఫికెట్‌ను పొందుటకు రిజిస్టర్ చేసుకొనుము. మీరు ఏ విధమైన వేదాంత లేక పరిచర్యకు సంబంధించిన ఆర్డినేషన్ సర్టిఫికెట్ లేకుండ ఉన్నట్లయితే, దయచేసి దానిని వెంటనే పొందుకొనుము. పరిచర్యకు సంబంధించిన ఆర్డినేషన్ సర్టిఫికెట్ మీకు ఎంతగానో సహకరిస్తుంది. దీని కొరకు మీరు ఎటువంటి డబ్బును ఉపయోగించనవసరము లేదు. మనమందరము కలిసి పనిచేయుదము. సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! కీర్తనలు 133 : 1.

ఈ విషయములో మీకు ఏ విధమైన సహాయము కావలసి యున్నట్లయితే, మీరు మమ్ములను ఉత్తరముల ద్వార లేక ఈ- మెయిల్ ద్వార సంప్రదించవచ్చును. మేము చేయదగిన సహాయము మీకు చేయుదుము. అందరము కలసి పనిచేద్దాము! విజేతలుగా ఉందాము!!

దేవుని చిత్తమైతే, మేము ఈ నూతన సంవత్సరములో సువార్త, బాప్తిస్మము మరియు పరిచర్యల ఆర్డినేషన్ల ద్వార దేవుని సేవకులను బలపరచుటకు వివిధ ప్రదేశములకు ప్రయాణము చేయాలని కోరుకొనుచున్నాము. మేము మంచి ఆరోగ్యము, అనుకూలమైన కుటుంబ పరిస్థితి మరియు చక్కని ఆర్థిక పరిస్థితులు కలిగియుండులాగున ఇప్పటినుండే మా కొరకు ప్రార్థన చేయుటకు ప్రారంభము చేయుము.

మేము ప్రస్తుతము ప్రతిధ్వనించు పిలుపుగా పిలువబడిన మా



Media Ministry

యూట్యూబ్ చానెల్‌నందు ప్రతిరోజు ఉదయము 5 గంటలకు మరియు ప్రతి ఆదివారము ఉదయము 8.30 నిమిషములకు మా వర్తమానములను ప్రసారము చేయుచున్నాము. మీరు వాటిని చూడవచ్చును మరియు గమనికలను పొందుటకుగాను మా చానెల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకొనుము.

మా పరిచర్య శాశ్వతమైన ఆర్థిక సహకారమును కలిగియుండలేదు. మా ప్రభువైన యేసు మా పోషకుడైయుంటున్నాడు. ప్రభువు మిమ్ములను ప్రేరేపిస్తే మా పరిచర్యకు సహాయము చేయుటకు మీరు కూడ ముందుకు రావచ్చును.

మా చేతులను పట్టుకొని మరియు గడచిన 54 సంవత్సరములు మమ్ములను నడిపించిన ప్రభువు మిమ్ములను కూడ సమృద్ధిగా ఆశీర్వదించునుగాక! ఆమెన్.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,
**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

యోహాను సువార్త 15:5 సెలవిచ్చున దేమనగా, ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు (యన్.ఐ.వి). దేవునితో సంబంధములేకుండ మనము ఏమి చేయలేము మరియు దేవునితో సమస్తము సాధ్యము అను నిశ్చయ సత్యముతో మనము నూతన సంవత్సరములో ప్రవేశిద్దాము.

మనలో అనేకులు తక్కువ సామాను, ఎక్కువ సౌకర్యము ప్రయాణమును సులభ తరము చేస్తుంది అనే సూచన గమనికలను రైల్వే స్టేషన్ మరియు ముఖ్య బస్టాండ్లలలో చూచియుంటాము. ఈ లోక ప్రయాణములో మాత్రమే కాదు, మన జీవిత ప్రయాణములో కూడ, ఈ గమనిక అర్థవంత ముగా ఉన్నది. అనేకసార్లు మనము మోసుకొను అధిక భారము మన జీవితములను బాధక రముగా చేస్తుంది మన జీవితమును మాత్రమే కాదు ఇతరుల జీవితములను కూడ బాధకరముగా చేస్తుంది. అనేకులైన ప్రజలు భారమైన సామానును మోస్తు అటు ఇటు సంవత్సరములనుండి నడుచు చున్నారు అనగా పొరపాట్లు, గాయము, బాధ, చెడు ఎంపికలు, కోపము, ద్వేషము, కలత చెందడము, ఓటమి మరియు ఇతర విషయములు అను భారమైన సామానుతో ప్రజలు నడుచుచున్నారు. ఇవి మన ప్రస్తుత మరియు భవిష్యత్తు సంబంధములను పాడు చేస్తుంది మరియు సమాంతర నష్టమును కలుగజేస్తుంది.

గతములో మనము చేసిన తప్పులకు యేసునందు మనకు శిక్ష ఏమియు లేదు. ఏలయనగా మనము నిత్య కృపచేత కప్పబడ్డాము. మనము మోసుకొనుచున్న పనికిరాని చెత్తనంతటిని తీసివేసి స్వేచ్ఛగా జీవించవలసిన సమయము ఇది. ఈ అనవసరపు భారము మన జీవితములను అసౌకర్యముగా మరియు భారమైనవిగా చేయును.

మన ప్రభువైన దేవుడు మనలో ప్రతి ఒక్కరి పట్ల ఒక ప్రణాళికను కలిగియున్నాడు. రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు. (యన్. ఐ. వి) యిర్మీయా 29 : 11 మనము దేవుని చిత్తమును మరియు మనకొరకు ఆయన ఉద్దేశములు గ్రహిస్తు మన ఆత్మ సంబంధమైన ప్రయాణమును ప్రారంభము చేయుదము. ఇది మన ప్రయాణమునకు మార్గమును చూపుతుంది మరియు గురివైపు మాత్రమే మనస్సు కలిగియుండునట్లు చేస్తుంది.

మన ప్రయాణమును ఆటంకపరుచు అనవసరపు సామానును గురించి అపొస్తలుడైన పౌలుగారు ఎఫెసులోని సంఘమునకు వ్రాస్తు పూర్తి వివరము లను చాలా స్పష్టముగా వ్రాశాడు. సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకనియెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి. ఎఫెసీ.... 4 : 31,32 అదనముగా, పౌలు మన ప్రయాణమునకు అవసరమైన సామానునే మనము మోసుకొని పోవాలని వ్రాశాడు మరియు అది మన ప్రయాణమును ఆదరిస్తుంది మరియు మన పొరుగువారికి సంతోషమును కలుగజేస్తుంది.

పౌలు మనము మోసుకొనుచున్న అనవసరపు 6 విషయములను తెలియజేశాడు:

1. ద్వేషము
2. కోపము
3. క్రోధము
4. అల్లరి
5. దూషణ
6. సకలమైన దుష్టత్వము

మరియు సహకరించు, ఉపయోగకరమైన సామాను మనము మోసుకొనవలసినవి ఏమిటో కూడ తెలియజేశాడు:

1. దయ
2. కరుణ
3. క్షమించు స్వభావము

## 1. ద్వేషము

ద్వేషము అనేది ఒక ఉద్రేకము దీని నుండి తొలగిపోవుట అనేది చాలా కష్టము. ఇటువంటి ఆత్మ మనలను గాయపరచినవారితో సమాధానము కలిగియుండునట్లు అనుమతించదు. మనము ధారాళముగా ఈ ఉద్రేకమును పోషిస్తాము మరియు ఎల్లప్పుడు దానిని వెచ్చగా ఉంచుతాము ఎట్లనగా మనము పొందుకొనిన గాయములు మరియు అవ మానములమీద చాలా తీవ్రముగా ఆలోచించటము

వలన. ఇది మన సంతోషము మరియు మనస్సులోని సమాధానమును చంపివేయు క్యాన్సర్ వంటిది. ఇది క్యాన్సర్‌వలె వ్యాప్తి చెందుతుంది. ఈ అధిక సామాను మన ప్రయాణమును చాలా భారభరితముగా చేస్తుంది.

## ౨. కోపము

బార్క్లీ, తన వ్యాకరణములో ఈ విధముగా సెలవిచ్చాడు, ఇది గడ్డివలె మండు రకము గల కోపము, జ్వాల అతి త్వరలో పైకి లేవనెత్త బడుతుంది. మనము అనేకసార్లు ఆవేశముతో అను సామెతను గురించి వింటు ఉంటాము. గట్టిగా అరవడము చేత ఈ చెడు గుణము అనేకసార్లు బయలుపరచబడుతుంది. తప్పుకు గురియయ్యాడని ఒక వ్యక్తి భావించినప్పుడు ఇది బయటకు వస్తుంది.

క్రైస్తవ విశ్వాసులు కూడ దీని నుండి మినహాయింపును పొందుకొనలేదు. ఒక ఆదివారము ఉదయము జాన్ సంఘమునకు డ్రైవింగ్ చేయుచు ఉన్నట్లు ఒకసారి కనిపించినది. మార్గములో ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉన్నది. ఆ సమయములో జాన్ కారును అనుసరిస్తున్న మరొక కారు ఆ కారును అధిగమించుట కొరకు నిరంతరము గట్టిగా శబ్ధము చేయుచుండెను. వెనుక వస్తున్న వ్యక్తి తనను అధిగమించి ముందుకు వెళ్లుటకు చాలినంత స్థలము లేని కారణముచేత జాన్ ఏమియు చేయలేకపోయాడు. ఏదో ఒక విధముగా వెనుక వస్తున్న వ్యక్తి జాన్ కారును అధిగమిస్తున్న సమయములో అతనితో చెడు మాటలను మాటలాడెను. జాన్ ఆ సమయములో గాయపరచబడ్డాడు అయితే తన కోపమును అణచివేసుకొన్నాడు. సంఘములో ప్రవేశిస్తున్న సమయములో అదే కారు సంఘ కాంపౌండ్‌లో పార్కింగ్ చేయడమును చూచాడు. కారును నడిపిన వ్యక్తిని చూసినప్పుడు జాన్ ఎంతగానో ఆశ్చర్యమునకు గురియయ్యాడు ఏలయనగా ఆ వ్యక్తి ఎవరో కాదు ఆ సంఘమును నడిపించవలసిన కాపరిగారు అయి ఉన్నారు. సంఘ కార్యక్రమము తరువాత నూతన పాస్టర్‌గారు జాన్‌ను కలుసుకొన్నప్పుడు అతని యొక్క సంకటస్థితిని మనము గమనించవలసి యున్నది. అటువంటి కోపము క్రైస్తవులైనటువంటి వారు పూర్తిగా విడిచిపెట్ట వలసినవారైయున్నారు అప్పుడే వారు వారి క్రైస్తవ సాక్ష్యమును కాపాడుకొనగలరు.

## 3. క్రోధము

క్రోధము రెండు భాగములుగా విభజింప బడగలదు 1). నీతితో కూడిన కోపము మరియు 2) దుర్నీతితో కూడిన కోపము. తన తండ్రి మందిరము దొంగల గుహగా మార్చబడినప్పుడు యేసు కోపము బయటకు వచ్చినట్లుగా మనము చూడగలము మత్తయి 21 : 13 ఆయన కొరడా తీసుకొని వ్యాపారము చేయుచున్న వారినందరిని బయటకు పంపించాడు. దీనికి వ్యతిరేకముగా మానవులమైన మనకు నీతితో కూడుకొనిన క్రోధమును కనుబరచుట అనునది చాలా కష్టము ఏలయనగా మన భావోద్రేకములు పాపముతో నిండియున్నాయి. బైబిల్ ప్రకారము, మనము మన కోపమును పాపము వైపు చూపించవలసినవారమై యున్నాము. -యెహోవాను ప్రేమించువారలారా, చెడుతనమును అసహ్యించు కొనుడి. కీర్తనలు 97 : 10 భయమునొంది పాపము చేయకుడి. పౌలు కూడ ఇవే మాటలను ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 4 : 26వ వచనములో ఉదహరించడమును చూస్తాము. దానితో పాటు పౌలు ఒక హెచ్చరికను కలుపడమును మనము చూస్తాము-సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి. ఎఫెసీ.... 4 : 26,27.

మనము జ్ఞానులమైనట్లయితే, మనము కోపపడు విషయములో నిదానించువారమై యుంటాము, యాకోబు వ్రాసిన పత్రిక 1 : 19,20వ వచనములను జ్ఞాపకము చేసుకొందాము. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు. కాబట్టి పౌలు ఈ అనవసరమైన మరియు భారమైన సామానును తొలగించుకొనుటకు మూడు సూచనలను ముందు ఉంచాడు. మొదటిది- పాపము చేయకుడి. నీతితో కూడిన క్రోధమును కనబరస్తు పాపము చేయకుండ ఉండటము ఏ విధముగా? అను ప్రశ్నే మన మనస్సులో వస్తుంది. జాన్ స్టాట్ తన బి. యస్. టి సీరిస్‌యైన ఎఫెసీయులకు వర్తమాన ములలో జవాబును ఇవ్వడమును మనము చూస్తాము. మన కోపము గర్వము, ద్వేషము. చెడు, శత్రుత్వము మరియు పగ తీర్చుకొనే మనస్సు అను మొదలగువాటితో కూడినదై ఉండకుండ మనము జాగ్రత్త తీసుకోవాలి. రెండవదిగా- సూర్యుడస్తమించు లోపలే మనము మన కోపమును విడిచిపెట్టవలసిన వారమై యున్నాము. దీని అర్థమేమనగా మనము మన కోపమును ఇంకా పెంచుకొంటు దినముల తరబడి దానిని సజీవముగా ఉంచుకొనకూడదు. మూడవ దిగా-అపవాది మన జీవితములలో ప్రవేశించ కుండునట్లు జాగ్రత్త తీసుకోవాలి. మన కోపమును ఉపయోగించుకొని అపవాది ద్వేషమును లేక హింసను లేక సహవాసమును పాడుచేసే విధముగా మనము వాడికి అవకాశము ఇవ్వకూడదు. ఈ భారమైన సామానును తొలగించుకొనుటకు మరొక సలహా జ్ఞానియైనటువంటి సొలొమోను గారు ఇచ్చారు. మృధువైన మాట కోపమును చల్లార్చును, నొప్పించు మాట క్రోధమును రేపును. సామెతలు 15 : 1 మనము సుఖవంతమైన ప్రయాణము చేయాలంటే ఖచ్చితముగా మనము ఈ భారమైన సామానును తీసివేయవలసి యున్నది.

## 4. అల్లరి

అల్లరి అనునది మోటుతనముతో కూడిన, అల్లరితో కూడిన మరియు అదుపులో ఉంచుకొనలేని పోరాటము లేక యుద్ధమైయుంటున్నది. అనేకసార్లు మనము చూచునది ఏమనగా, ప్రత్యేకముగా పాస్టరేట్ కమిటీ సభ్యులు సంఘమునకు అందులో అల్లరి చేయడము చేత చెడు పేరును తీసుకొని వస్తారు. పాస్టరేట్ కమిటీ ఎన్నికల సమయములో అల్లరిని ఆపుటకు పోలీసువారు పాల్గొన్నారని మనము వినలేదా?

...... తరువాయి భాగము 6వ పేజిలో


నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,

వెలచెర్రి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE REACHING NATIONS

మీడియమ్: హింది /తమిళ్

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము
సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

★ ONLINE CLASSES ARE AVAILABLE ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జనవరి 19 2023 నుండి ఫిబ్రవరి 18 2023 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

# దేవుడు తన పనిలో ఉన్నాడు!

## స్తుతించుట కొరకు విషయాలు

జనవరి 19 : మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో చాలా చక్కగా నూతన సంవత్సర ఉత్సవములు మరియు క్రిస్టమస్ కార్యక్రమములను నిర్వహించు -కొనుటకు దేవుడు మమ్ములను బలపరచినందుకు ఆయనను స్తుతించుడి

జనవరి 20 : మా సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల అన్ని కార్యక్రమములను బట్టి దేవుని స్తుతించుడి.

జనవరి 21 : మా ప్రధాన సంఘములో పురుషుల సభలో దేవుని ఆశీర్వాదములను బట్టి దేవుని స్తుతించుడి.

జనవరి 22 : మా ముద్రణాయంత్రములో ముద్రించబడి మిషన్ ఫీల్డులకు పంపించబడిన 16 భాషలలోని మా ప్రచురణలపై దేవుని ఆశీర్వాదములను బట్టి ఆయనను స్తుతించుడి.

జనవరి 23 : గత నెలలోని మా ఆర్థిక మరియు ఆత్మసంబంధమైన అక్కఱలన్నిటిని తీర్చినందుకు దేవుని స్తుతించుడి.

జనవరి 24 : మా పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును దేవుడు సమృద్ధిగా ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

జనవరి 25 : వేదాంత సెమినార్లను క్రమముగా నిర్వహించుటకు మమ్ములను బలపరచినందుకు దేవుని స్తుతించుడి.

జనవరి 26 : మా ప్రార్థనా భాగస్వాములు, చందా బాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబము ల పట్ల దేవుడు తన కృపను చూపినందుకు ఆయనను స్తుతించుడి

జనవరి 27 : మా రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల కొరకు మ్యూజిక్ తరగ -తులను నిర్వహించడానికి దేవుడు కృపచూపినందుకు ఆయనను స్తుతించుడి.

జనవరి 28 : నూతన విశ్వాసులతో మా సంఘమును దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

జనవరి 29 : నూతన ఉద్యోగులతో మా సంస్థను ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

జనవరి 30 : మా గ్రామ ఉన్నత పాఠశాలయైన సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయొక్క పేద విద్యార్థుల కొరకు మ్యూజిక్ తరగతులను ( కీ బోర్డ్ మరియు గిటార్) నిర్వహించుటకు దేవుడు మాకు సహాయము చేసినందుకు ఆయనను స్తుతించుడి.

జనవరి 31 : మా ఉపసంపాదకులు మరియు వారి సహకారమును బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 01 : సాయంకాలము ఆడుకొనుటకు మా రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల కొరకు క్యారమ్ బోర్డులు మరియు చెస్ బోర్డులను కొనుగోలు చేయుటకు దేవుడు మాకు సహాయము చేసినందుకు ఆయనను స్తుతించుడి.

ఫిబ్రవరి 02 : మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములు  మరియు వాటి విశ్వాసులను బట్టి దేవుని స్తుతించుడి

ఫిబ్రవరి 03 : మా వైద్య పరిచర్యలో దేవుని ఆశ్చర్యకార్యములను బట్టి దేవుని స్తుతించుడి.

## ప్రార్థించుటకొరకు విషయాలు

ఫిబ్రవరి 04 : అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములపట్ల  కాపుదల మరియు దేవుని ఆశీర్వాదము కొరకు ప్రార్థన చేయండి.

ఫిబ్రవరి 05 : ప్రపంచమంతట సమాధానము ఉండునట్లు ప్రార్థించుము.

ఫిబ్రవరి 06 : స్త్రీలు మరియు పిల్లలకు వ్యతిరేకముగా జరుగు హింసనుండి దేవుని కాపుదల కొరకు ప్రార్థించండి.

ఫిబ్రవరి 07 : ఈ నెలలో ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు కావలసిన అవసరమైన నిధులకొరకు ప్రార్థనచేయుము.

ఫిబ్రవరి 08 : ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ఉద్యోగస్థులందరు మంచి ఆరోగ్యము కలిగియుండునట్లు ప్రార్థన చేయుము.

ఫిబ్రవరి 09 : అన్ని విధాలుగా మా దేశము అభివృద్ధి చెంది ఐక్యత కలిగియుండులాగున ప్రార్థించుము.

ఫిబ్రవరి 10 : మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులను బట్టి దేవుని ప్రార్థించుము.

ఫిబ్రవరి 11 : మా సీనియర్ పాస్టర్‌గారు తన జీవిత చరిత్రను వ్రాసే విషయములో నిరంతరము దేవుడు తన ఔదార్యమును చూపునట్లు ప్రార్థించుము.

ఫిబ్రవరి 12 : ఈ నెలలో మా అక్కఱలన్నియు తీర్చబడునట్లు ప్రార్థించుము.

ఫిబ్రవరి 13 : భూమిమీద ఆయన రాజ్యమును కట్టుటకు కావలసిన దర్శనములను ఆయన ఇచ్చులాగున ప్రార్థించుము.

ఫిబ్రవరి 14 : భారతదేశములో సువార్త అందని ప్రదేశములను సువార్తతో దర్శించులాగున ప్రార్థించుము.

ఫిబ్రవరి 15 : మా సంస్థలోని ఉద్యోగులందరు మరియు వారి కుటుంబములపై దేవుడు నిరంతరము ఆశీర్వదించులాగున ప్రార్థించుడి.

ఫిబ్రవరి 16 : ప్రతిధ్వనించుపిలుపు యొక్క బయటి మరియు యౌవన పరిచర్యలకొరకు ప్రార్థించుము.

ఫిబ్రవరి 17 : మా సీనియర్ పాస్టరైన యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబము యొక్క చక్కని ఆరోగ్యము కొరకు ప్రార్థించుము.

ఫిబ్రవరి 18 : మద్యమునకు బానిసలైన ప్రతి ఒక్కరు మరియు చెడు కార్యములు చేయువారు మారుమనస్సు పొందులాగున వారి కొరకు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము..

అధ్యక్షుడికి ఉండవలసిన లక్షణములలో ఒక లక్షణము పౌలుగారు తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో వ్రాయబడినది అదేమనగా అధ్యక్షుడు మద్యపానియు, కొట్టువాడునుగాక, సాత్వికుడును, జగడమాడనివాడును, ధనాపేక్షలేనివాడునై యుండవలెను (1తిమోతి 3:1-3) (అమెరికన్ స్టాండర్డ్ వర్షన్). జ్ఞానియైన రాజైన సొలొమోను ఇచ్చిన ప్రాధాన్యత ఏమనగా-గయ్యాళితో పెద్ద యింట నుండుట కంటె మిద్దెమీద నొక మూలను నివసించుట మేలు. (సామెతలు 21:9). (కె.జె.వి).

## 5. దూషణ

దూషణ అనగా ఇతరులను గురించి చెడుగా మాట్లాడుట, ప్రత్యేకముగా వారి వెనుక మాట్లాడుట. ఈ విధముగా మాట్లాడుట అనేది వారి కీర్తిని పాడుచేయుట మాత్రమే కాదు మన కీర్తిని కూడ పాడుచేస్తుంది. సంఖ్యాకాండము 12:1 నందు మోషే కూషు దేశపు స్త్రీని వివాహము చేసుకొన్న కారణము చేత మిర్యాము మరియు అహరోను మోషేను దూషించు కథను గురించి మనము చదువుకుంటాము. యెహోవా ఆ మాట వినెను. సంఖ్యాకాండము 12 : 2 ప్రభువు కోపపడి మిర్యాము మరియు అహరోనులతో ఈ విధముగా చెప్పాడు-నా సేవకుడైన మోషేకు విరోధముగా మాటలాడుటకు మీరేల భయపడలేదనెను? సంఖ్యాకాండము 12 : 8 వెంటనే దేవుని ఉగ్రత వారిమీదికి వచ్చినది మిర్యాము కుష్టురోగి యాయెను. మన నోటినుండి బయలుదేరు ప్రతిమాటను మనము లెక్కచెప్ప వలసినవారివలె ఉన్నాము. మీరు చీకటిలో మాటలాడుకొనునవి వెలుగులో వినబడును, మీరు గదులయందు చెవిలో చెప్పుకొనునది మిద్దెలమీద చాటింప బడును. లూకా 12 : 3 పైన చెప్పబడిన మాటలను యేసుక్రీస్తు హెచ్చరిస్తు చెప్పిన మాటలు. ఈ కారణముచేతనే, యాకోబు నాలుకను స్వాధీనవంలో ఉంచుకొనడమును గురించి యాకోబు వ్రాసిన 3వ అధ్యాయములో దీర్ఘ వర్తమానమును ఇవ్వడమును మనము చూస్తాము. దూషణ అనునది అనవసరపు బరువు, దానిని త్రోసివేయుము.

## 6. సకలమైన దుష్టత్వము

దుష్టత్వము అనునది చెడు సంకల్పము, ప్రజలకు వ్యతిరేకముగా చెడును ఆలోచించడము మరియు కోరుకోవడము. దుష్టత్వము గురించి చక్కగా సరిపోయే మంచి ఉదాహరణను మనము బైబిలులోని ఆదికాండము 37వ అధ్యాయములో కనుగొంటాము. యోసేపు సహోదరులు యోసేపునకు వ్యతిరేకముగా కుట్ర పన్నారు. వీని చంపి యిక్కడనున్న ఒక గుంటలో పారవేసి, దుష్టమృగము వీని తినివేసెనని చెప్పుదుము, అప్పుడు వీని కలలేమగునో చూతము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి. ఆదికాండము 37 : 20 అయితే దేవుడు దానిని మేలుగా మలిచాడు మరియు యోసేపు జీవితము రూబేనుచేత కాపాడబడినది. తరువాత దేవుడు ఐగుప్తులో ఒక ఉన్నత స్థానమునకు లేవనెత్తాడు మరియు యోసేపు యెదుటికి వచ్చి తలవంచునట్లుగా దేవుడు అతని సహోదరులపట్ల చేశాడు. అదే విధముగా, హామాను మొర్దెకైకి వ్యతిరేకముగా ప్రణాళికను రచించాడు మరియు 75 అడుగుల ఎత్తుగల ఉరికొయ్యను సిద్ధము చేశాడు. ఎస్తేరు 5 : 14. అయితే వ్యంగ్యంగా, అది ప్రణాళికను రచించిన హామానుకు వ్యతిరేక ముగానే తిరిగినది, అదే ఉరికొయ్యమీద అతడు మరణించునట్లుగా ఉరితీయబడ్డాడు. ఎస్తేరు 7:9.

మన సుఖవంతమైన ప్రయాణమును ఆటంకపరచు 6 అనవసరపు సామానును మనము మోయుటను విసర్జించాలని గ్రహించా ము, అయితే ఈ ఆటంకపరచు సామానును ఏ విధముగా త్రోసివేయాలి అనునది మనము కనుగొనవలసి యున్నది.

మొదటి మరియు ప్రాముఖ్యమైన మెట్టు మనము తీసుకొనవలసినది ఏమనగా నిజాయితీగా మనలను మనము పరీక్షించుకొనుట మరియు ఎటువంటి అధిక బరువును మనము మోసుకొను చున్నాము అను దానిని కనుగొనుట-ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము. తరువాత ఈ విషయమును ప్రార్థనద్వార ప్రభువు దగ్గరకు తీసుకొని రావాలి మరియు అధనపు భారమును తొలగించు కొనుటలో సహాయము చేయుమని అడగాలి. అంతేకాకుండ ఈ విషయమును మన బోధకునికి లేక ప్రార్థనాభాగస్వామికి అనగా మనము విశ్వసించే వారికి కూడ తెలియజేయవచ్చును. బోధకుడు లేక నమ్మిన స్నేహితుడు ఇబ్బంది పరిస్థితులు తేక మనము గమనించలేక పోయిన అంధకార మచ్చలను గుర్తించుటలో మనకు సహాయము చేయగలరు.

రెండవ మెట్టు ఏమనగా వాటినుండి బయటికి వచ్చుట...అవి మనలో నుండి వెళ్లిపోవునట్లు అనుమతించాలి. ఈ ఉద్రేకాల నుండి బయటకు వెళ్లటము చాలా కష్టము. మనము మన బలము మరియు ప్రయత్నములను ఉపయోగించలేము, ఏలయనగా రెండు వ్యతిరేకశక్తులు మనలో ఎల్లప్పుడు పోరాడుచు ఉన్నాయి. ఒకటి మంచిది మరియు మరొకటి చెడ్డది. ఈ పరిస్థితిలో పౌలు ఈ విధముగా కేకలు వేశాడు, అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును? రోమా 7 : 24. మరియు పౌలు ఈ పరిస్థితికి జవాబును కనుగొన్నాడు ఆ జవాబు దేవుడే, గొప్ప ఉపశమనములో, అతడు సెలవిచ్చునదేమనగా-మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను. రోమా 7:25. ఈ అధిక బరువును మనలో నుండి తొలగించుకొనుటకు మనము దేవుని శక్తిని అవసరమైయున్నాము. మన ప్రభువు మనకు సహాయమును చేయుటకు గాను ఆలోచనకర్తను మరియు ఆదరణకర్తను అనుగ్రహించాడు. యేసు, దేవుని కుమారుడు మన కొరకు విజ్ఞాపన చేయును, మనము మాటల కొరకు ఇబ్బంది పడుచున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు మన నోటిలో సరియైన మాటలను ఉంచును మరియు తండ్రియైన దేవుడు మన ప్రార్థనలను విని జవాబును ఇచ్చును. ఈ నమ్మకముతో మనము దేవుని కృపాసనమును చేరవచ్చును మరియు ఆయన మనలను విడిపించును. యేసుక్రీస్తు ఏ విధముగా ప్రార్థించాలో మనకు నేర్పించాడు. అదేదనగా దుష్టుని నుండి మమ్ములను కాపాడుము. మన జీవితములలోనుండి ఈ అధిక బరువును తీసివేయుమని మనము దేవునిని అడుగవల సినవారమై యున్నాము.

మూడవది మన ఆత్మలను పరి ష్కారములతో నింపుకొనవలసియున్నది. ఏ విషమునకైనా విరుగుడు ఉంటుంది. పౌలు అదే సందర్భములో మన ప్రయాణమునకు అలసటను మరియు ఇబ్బందిని కలుగజేసే 6 మరణకరమైన ఉద్రేకములకు విరుగుడుగా పౌలుగారు మూడ విషయములను తెలియజేశాడు. పౌలు సెలవిచ్చునదేమనగా-ఒకనియెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి. ఎఫెసీ... 4 : 32.

మనకు సహకరించు, ఉపయోగపడు మరియు అవసరమైన సామానును మనము మోయ వలసినవారమై యున్నాము:

## 1. దయ

దయ అనునది ఒక సద్గుణము మరియు మనము కలిగియుండవలసిన ప్రాముఖ్యమైన సద్గుణములలో ఒకటి. మనము ఇతరులను లక్ష్యపెడతామని ఇది చూపిస్తుంది మరియు ఇది ఇతరులు అనుభవిస్తున్న బాధను తొలగించి వేస్తుంది. దయ కలిగి ఉండుట అనగా మన సహాయము కావలసిన ఇతరులకు మేలు చేయుట. దయ అనునది బలహీనతలో ఉన్న వ్యక్తికి సహాయమును చేయు అనుకూల బలము కలిగిన వైఖరిని ఒక వ్యక్తి కలిగియుండటము. దయ అనునది ఇచ్చు ఒక వైఖరి మరియు మనము ఉద్దేశపూర్వకముగా ఇచ్చుటకు ఎన్నుకొంటాము మరియు మనము ఇచ్చుటకు చాలా కలిగియుంటాము! క్రీస్తు మరణ మరియు పునరుత్థానము ద్వార, మన సమృద్ధియైన జీవమును, రక్షణను, స్వేచ్ఛను మరియు దేవుని కృపను సమృద్ధిగా కలిగియున్నాము. మనకుగా మనము బలహీనులమని భావించినప్పుడు, మనము క్రీస్తులో బలవంతులము. ఇది ఇతరులపట్ల దయ చూపుటకు మనలను బలపరుస్తుంది. మరియు దాని అర్థమేమనగా మనము వారిని క్షమించగలము. క్షమించటము అనేది బలహీనత కాదు. అది దయ మరియు బలమును కనబరుచు లక్షణము.

## 2. కరుణాహృదయులై

కరుణ అనగా అక్షరార్ధకముగా కలసి బాధను అనుభవించుట. ఇది ఈ విధముగా నిర్వచించ బడినది- బాధతో ఉన్న వ్యక్తిని ఎదుర్కొనప్పుడు ఆ వ్యక్తిని ఆ బాధనుండి విడిపించి ఆవ్యక్తి త్వరగా కోలుకోవాలని కోరుకొనునట్లు భావన కలుగడమే. కరుణ అనగా మనము ఒకరి పరిస్థితిని చూచినప్పుడు, అతనికి సహాయము చేయాలని కోరుకోవడమే. ఒకరు ఇబ్బందిలో ఉండుటను చూచినప్పుడు వారిని సరిచేయాలనే కోరిక కలిగియుండుట. ఉదాహరణకు, మనము బస్సులో ప్రయాణము చేయుచున్నప్పుడు, ఒక గర్భవతిని చూచినప్పుడు, వెంటనే మనము లేచి ఆమెకు కూర్చోవడానికి ఒక సీటును కేటాయిస్తాము. అదే కరుణ అంటే. మనము దినములో ఎన్నుకొనే ప్రతి చిన్న కార్యము వ్యతిరేక ఆలోచనలను తీసివేస్తుంది. మనము అధిక భారముతో మోయుచున్న అనవసరపు సామానుకు మరియు మన జీవిత ప్రయాణమునకు వేగవంతమైన నిలుపుదలను పెట్టు విరుగుడు ఇది.

యేసు జనసమూహము కాపరిలేని గొఱ్ఱెలవలె ఉన్నారని చూచినప్పుడు ఆయన వారిపట్ల కనికర పడ్డాడని వాక్యము సెలవిస్తుంది మార్కు 6 : 34 ఆయన వారి ఆత్మసంబంధమైన ఆకలిని తీర్చుటము మాత్రమే కాదు వారి శారీరక ఆకలిని కూడ తీర్చాడు. మార్కు 6:37-44 దేవుడు సొదొమ మరియు గొమొఱ్ఱాలను నాశనము చేయబోవుచున్నాడని అబ్రాహామునకు తెలిసినప్పుడు, అతడు కనికరముతో నిండుకొనియుండెను. ఆ కనికరమును నీతిమంతుల పట్ల కలిగియుండి దేవునికి విజ్ఞాపన చేయుటను ప్రారంభము చేసెను. సొదొమలో 50 మంది నీతిమంతులు ఉన్నట్లయితే ఆ పట్టణమును కాపాడుమని దేవుడిని అడుగుట ప్రారంభము చేశాడు. సొదొమొలో 50 మంది నీతిమంతులు ఉన్నట్లయితే ఆ పట్టణమును నాశనము చేయనని దేవుడు అంగీకరించాడు. అయితే అబ్రాహాము నిరంతరము దేవునిని వేడుకొన్నట్లుగా మనము చూస్తాము. ఆ ప్రదేశములో 50 మంది నీతిమంతులు లేరని అబ్రాహామునకు తెలును. కాబట్టి సంఖ్య 45,40,35,30 మరియు చివరికి 10కి వెళ్లటమును చూస్తాము. ఇది కనికరము.

## 3. క్షమించు ఆత్మ

దయ మరియు కరుణ అనునవి సాధారణముగా ఇతరులను క్షమించుటకు మనలను నడిపిస్తాయి. మన సంబంధములన్నిటికి మూలము క్షమాపణ. క్షమించు ఆత్మ అనునది విశ్వాసి జీవితములో తప్పకుండ ఉండవలసినది, ఏలయనగా విశ్వాసులు క్షమించు ప్రజలైయున్నారు. దేవుడు మనలను క్షమించిన ప్రకారము మనము ఇతరులను క్షమించాలి. ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ మరియు దుష్టత్వము అనునవి మనలను ప్రజలు గాయపరచినప్పుడు స్పందించు మార్గములు. వీటిపట్ల మన ప్రతిస్పందనలు నాశనము చేయు ప్రవర్తనగా లేక నాశనముచేయు సంభాషణగా బయటకు వస్తాయి. ఆ సమయములో ఈ ప్రతిస్పందనలు మన సంబంధములను నాశనము చేస్తాయని మనము గ్రహించము. మనలను గాయపరచిన ప్రజలను క్షమించటము ఒక్కటే తెగిపోయిన మన సంబంధములను తిరిగి కలుపుతుంది. కాబట్టి మనము చదువుచున్న వాక్యభాగమంతటిని ఒక్క మాటలో సంక్షిప్తముగా చెప్పవచ్చును అదేదనగా క్షమించుట.

దేవుడు మన పాపములను క్షమించిన ప్రకారము మనము ఇతరుల పాపములను క్షమించాలని పౌలు చెప్పాడు. ఆయన మనలను విమోచించి క్షమించాడు. ఎఫెసీ... 1 : 7 ఈ క్షమాపణ దేవునితో మన సంబంధములకు కేంద్రమైయున్నది. దేవుడు మన పాపములను క్షమించి మనపైనున్న ఉగ్రతను తీసివేసి, మనలను మరణములోనుండి జీవములోనికి లేవనెత్తాడు. ఆయన మన పట్ల ఎంతో దయను మరియు కరుణను చూపించాడు. మరియు మనము ఇప్పుడు క్రీస్తు ద్వార క్షేమముగా మరియు మహిమగల భవిష్యత్తును కలిగిన వారముగా ఉన్నాము. ఏలయనగా దేవుడు మనలను క్షమించాడు, మనకు ఒక కారణము ఉన్నది-బలమున్నది. ఇతరులను క్షమించుటకు. దేవుడు మన పాపములను తీసివేసి మరియు క్రీస్తు ద్వార మనలను పరిశుద్ధులుగా మరియు నిందారహితులుగా ఉండుటను చూచుచున్నాడు, అదే విధముగా మనము కూడ ఇతరుల విషయములో ప్రవర్తించవలసినవారమైయున్నాము. మన పట్ల చేసిన ఇతరుల తప్పులను మనము క్షమించవలసిన వారమైయున్నాము. దేవుని పోలి నడుచుకొనుమని పౌలు మనలను కోరుకొనుచున్నాడు మరియు క్రీస్తు మనలను ప్రేమించిన విధముగా మనము ఇతరులను ప్రేమించాలని కోరుకొనుచున్నాడు. ఎఫెసీ... 5 : 1,2 ఈలాగు సెలవిచ్చుచున్నాయి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్ను తాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను. మన జీవితములలో దేవుడిని పోలి నడుచుకొనుటకు గాను మనము మన జీవితములలో క్షమించు ఆత్మను ఖచ్చితముగా కలిగియుండవలసియున్నది.

క్షమించని ఆత్మ మన ప్రయాణమును గజిబిజిగా చేస్తుంది. అది మనలను క్రిందికి పడద్రోస్తుంది మరియు అరుదుగా మనము ముందుకు పోవునట్లుగా అనుమతిస్తుంది. క్షమించుట అనేది క్రైస్తవుడు కలిగియుండవలసిన ప్రాముఖ్యమైన విషయములలో ఒకటి. మన పాపములకు క్షమాపణ పొందుకున్న తరువాత మరియు పాప ఫలితముల నుండి విడుదల పొందుకున్న తరువాత, మనము కూడ ఇతరుల పాపములను క్షమింపబద్ధులమై యున్నాము. మనము ఇతరులను క్షమించకపోతే మనలను మనము విశ్వాసులుగా పిలుచుకొను అవకాశము లేదు. యేసుక్రీస్తు మనకు క్షమాపణను గురించి నేర్పించాడు దానిని మనము మత్తయి సువార్త 6 : 14,15 నందు చూస్తాము. మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపకపోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు. మార్కు 11 : 25 అదే సమయములో మనము ఇతరులను క్షమించినందుకు ఆయన మనలను క్షమించడు అను దానిని మనము మన మనస్సులో ఉంచుకోవాలి, అయితే కేవలము ఆయన గొప్ప కనికరముచేతనే మనలను కనికరించును. మనము ముందు చర్చించిన 6 అనవసరపు సామానులవైపునకు క్షమించని ఆత్మ నడిపిస్తుంది. ఎలా క్షమించాలి మరియు మరచిపోవాలి అని నేర్చుకోవడము సంతోషకరమైన క్రైస్తవ జీవితమునకు రహస్య కారణమై యుంటున్నది.

నాలుగవ మెట్టు ఏమనగా మన దృష్టి యేసు మీద ఉంచుట, ఏలయనగా ఆయనే మన విశ్వాసమునకు కర్తయు మరియు దానిని కొనసాగించువాడునై యున్నాడు మరియు మన జీవిత ప్రయాణమును కొనసాగించువాడునై యున్నాడు. కింగ్ జేమ్స్ వర్షన్ యొక్క పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ మనకు ప్రోత్సాహమును ఇస్తుంది.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు. ఆదాయపన్ను మినహాయింపుకొరకు మీ ఆధార్ సంఖ్యను మరియు ప్యాన్‌సంఖ్యను మాకు పంపుము.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దేవుడు నా జీవితమును మార్చివేసెను!


నా ఉద్యోగ కాలము కాకుండ నాకు కలిగియున్న మిగిలిన సమయములో నేను ఉచిత కరపత్రములను పంచుతు వ్యక్తిగత సువార్తను ప్రకటించుచు చిన్నగా సువార్త సభలను నిర్వహించుచుంటిని అయితే దేవుడు వాటిని నేను శక్తివంతముగా చేయుటకు సహాయము చేశాడు.

నా ప్రియమైన స్నేహితులు, సహోదరులు. డి. డబ్ల్యు. దేవకాంథన్ మరియు సహోదరులు. ఆర్. ఇ. జెయరాజ్ అనువారు నాతో పని చేశారు వీరు 1971లో నా దగ్గరకు వచ్చి నన్ను ఈ విధముగా అడిగారు. ఈ కార్యాలయములో నీవు ఒక ప్రత్యేకమైనవాడివిగా కనిపిస్తున్నావని నన్ను అడిగారు! నేను మీలో చాలా ప్రత్యేకతను చూస్తున్నాను!! కారణము ఏమిటి? మీరు క్రైస్తవులా? అవును అని నేను సమాధానమును చెప్పాను! నేను దేవుని కుమారుడను ఆకాశమును మరియు భూమిని కలుగజేసిన సర్వశక్తుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు నన్ను రక్షించాడు. వారు మరల నాతో మీరు చాలా చురుకైన వారు అని చెప్పారు! మీరు ఇంకను రక్షణ అనుభవములో ఉన్నారా? అని అడిగినప్పుడు అవును అని నేను చెప్పాను. వారు నన్ను కౌగలించుకున్నారు మరియు సహోదరులు డి. డబ్ల్యు దేవకాంథన్ గారితో కలసి అతని కాపరిని కలవడానికి వెళ్లుదువా అని అడిగారు అందుకు నేను దానిని అంగీకరించాను. కాబట్టి సహోదరులు. డి. డబ్ల్యు. దేవకాంథన్ గారు తన ద్విచక్రవాహనములో వెనుక కూర్చోబెట్టుకొని అపొస్టలిక్ క్రిస్టియన్ అసెంబ్లీయొక్క ముఖ్య కాపరియైన జి. సుందరమ్ గారిని 1971వ సంవత్సరము డిశంబర్ నెలలో కలవడానికి తీసుకొనివెళ్లాడు. అంతేకాకుండ ఉప కాపరియైన యమ్. కె. శ్యామ్ సుందరమ్ గారిని కూడ కలిశాము.




Bro. D.W. Devakanthan

నేను ముఖ్య కాపరియైన జి. సుందరమ్ గారితో కలిగిన సంభాషణము ఎప్పటికి మరువను. ఆయన యొక్క అందమైన ప్రత్యక్షత, చిరునవ్వు మరియు అతని మాటలలోని శ్రద్ధ మరియు బాధ్యత అను మొదలగునవి



Chief Pastor G. Sundaram




Assistant Pastor M.K. Sam Sundaram

దేవుడు నేలనుండి దరిద్రులను లేవనెత్తువాడు పెంట కుప్పమీదనుండి బీదలను పైకెత్తువాడు. కీర్తనలు 113 : 8.

నా తండ్రితో నేను కలిగియున్న నా సంబంధమును జ్ఞాపకమునకు తీసుకొనివచ్చాయి. కాబట్టి నేను అతనితో ఈ విధముగా చెప్పాను. నేను కూడ మీలాగనే మార్పు చెందాలని అనుకొనుచున్నాను. ఆయన కూడ నన్ను కౌగలించుకొని, ముద్దు పెట్టుకొని ఈ విధముగా చెప్పాడు-మీరు ఆ విధముగా మారాలి అంటే మీరు చాలా విలువను చెల్లించవలసియున్నది మరియు కష్ట జీవితము ద్వార వెళ్లవలసియున్నది. నేను దానిని హృదయపూర్వకముగా చేస్తానని బదులిచ్చాను. ఆ రోజు నుండి నేను అతను నడిపించుచున్న సంఘములో బలమైన సభ్యుడిగా మార్పుచెందాను మరియు నేను సేవా టీమ్‌లోనికి ప్రవేశపెట్టబడ్డాను. ఆయన ఇచ్చు వర్తమానము మరియు అతని కార్యక్రమములు నన్ను ఎంతగానో ఆకర్షించాయి.

నేను ఉపకాపరియైన పాస్టర్. యమ్. కె. శ్యామ్ సుందరమ్ గారితో కూడ సమయమును గడిపాను మరియు సాధారణమైన మార్గములలో పరిచర్యలలో ఉపయోగపడ్డాను. ఆయన కూడ నాకు బోధించి మరియు సంరక్షించాడు.




Bro. Victor Swamidoss

నేను ఆ సంఘములోని దేవుని సేవకులైన సహోదరులు. విక్టర్ స్వామిదాసు (రైల్వేస్), సహోదరులు. ఎ. సెల్వరాజ్ ( పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్), సువార్తికుడు జెయమోహన్ (టీచర్) మరియు సువార్తికుడైన యన్. జీవానందము అను వారికి పరిచయము చేయబడ్డాను. వారు నేను ఆత్మీయముగా అభివృద్ధి చెందడానికి సహకరించారు.

నేను 1972వ సంవత్సరములో పాస్టర్ జి. సుందరమ్‌గారిచేత బాప్తిస్మము తీసుకున్నాను మరియు 1977 డిశంబర్ 26న అతనిచేత పరిచారకునిగా నియమించబడ్డాను. ఇవి పాస్టర్. యమ్. కె. సుందరమ్ మరియు పాస్టర్ రూబేను తిమోతి (దక్షిణాఫ్రికా)అను సేవకుల సన్నిధిలో జరిగాయి.

పాస్టర్. జి. సుందరమ్ పాస్టర్. ఆనంద్‌గారితో నాకు సంబంధమును పెట్టాడు ఆ సంబంధము ఏమిటనగా నేను ఆయనతో కలసి సంఘమునకు హాజరగు ప్రజల చెప్పులు మరియు బూట్లను ఒక క్రమ పద్ధతిలో ఉంచుట.


సాధారణముగా సంఘ కార్యక్రమములకు హాజరగు ప్రజలు వారి చెప్పులు మరియు బూట్లను ప్రార్థనా మందిరమునకు బయట చెక్కతో చేయబడిన స్టాండ్‌లో విడిచి పెట్టెదరు.



Pr. Sam Selva Raj Ordination - 1977



ప్రార్థన ముగిసిన తరువాత వాటిని తిరిగి తీసుకొనేవారు. సంఘ సభ్యులు వారి చెప్పులను మరియు బూట్లను క్రమముగా ఉంచడములో మరియు వాటిని తిరిగి తీసుకొనడములో మేమిద్దరము బాధ్యత కలిగినవారము.



పాస్టర్ ఆనంద్ ఒక గొప్ప ఆత్మీయ నాయకుడు మరియు చెన్నైలో ప్రస్తుతము కె.కె. నగర్ పరిచర్యలో అత్యధిక సంఖ్యను కలిగి ఉన్న ఒక సంఘమునకు అనగా అపొస్టలిక్ సంఘ అసెంబ్లీ అని పిలువబడిన దానికి సీనియర్ పాస్టర్‌గా పనిచేయుచున్నారు. వారు నా సంఘములో బోధించేవారు, నేను నడిపించు సంఘములలో వారు లెక్షరర్లుగా మరియు ముఖ్య ప్రసంగీకులుగా వారి సేవలను అందించారు మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలలో కూడ. వారు అనేక విధములుగా నా పరిచర్యలో నాకు సహాయమును చేశారు. నేను ఒక చిన్న సంఘమునకు పాస్టర్ గారిని మరియు ఒక బైబిల్ కళాశాలను నడిపించుటకు దేవుడు నన్ను లేవనెత్తాడు మరియు ఆ కళాశాలలోనే ఈ గొప్ప సేవకుల సేవలను పొందుకొను అవకాశమును కలిగియుంటిని.



*Pr. S. Anand*

ముందుగానే చెప్పబడిన విధముగా ప్రభువు ప్రతిధ్వనించుపిలుపు అను క్రైస్తవ మాసపత్రికను అనేక భాషలలో నడిపించుటకు ప్రభువు నాకు సహాయమును చేశాడు. నేను దేవుని పరిచర్యకొరకు నియమించబడిన వెంటనే, కొన్ని స్థానిక సంఘములకు సహాయము చేయుటకు ప్రభువు నన్ను బలపరచాడు మరియు చేపాక్‌లో చిన్నగా ఒక సంఘమును ప్రారంభము చేయుటకు కూడ సహాయము చేశాడు, చెన్నై ప్రాంతములో సంఘమును స్థాపించు అవకాశము లేని ఆ ప్రాంతములో స్థాపించుటకు సహాయము చేశాడు. ప్రస్తుతము మా ప్రధాన సంఘము ఆ ప్రాంతములో నడుస్తున్నది.

నేను కష్టపడి పనిచేసి ఆసక్తితో ప్రార్థించినప్పటికి, నేను నూతన ఆత్మలను సంపాదించలేనివాడనుగా ఉంటిని. నేను ఇతర సంఘ సభ్యులను ఆకర్షించటములో మరియు వారిని నేను నడిపించు సంఘములో సభ్యులుగా చేసుకొనకూడదు అనే ఆలోచనను కలిగియుంటిని. నేను ఎల్లప్పుడు గొర్రెలను దొంగలించు విషయమై వ్యతిరేకముగా ఉంటిని. కాబట్టి, నా భార్య మరియు కూతురు మాత్రమే మొదటి 5 సంవత్సరాలు సంఘ సభ్యులుగా ఉండిరి. నేను వారికి బోధించుచుంటిని మరియు వారు నా వర్తమానములను ప్రతి ఆదివారము ఉదయము మరియు సాయంకాలము వినుచుండిరి. ఈ సంఘము అక్బర్ సాహిబ్ వీధి, పెద్ద వీధి మరియు సి. యన్. క్రిష్టస్వామి రోడ్, చేపాక్, చెన్నై అని చిరునామాతో పిలువబడిన ప్రాంతములో ఉన్నది. అంతేకాకుండ మేము వీధి ప్రసంగములలో పాలుపంపులు పొందేవారము మరియు వైద్యశాలలో రోగులను దర్శించేవాళ్లము మరియు వీధులలో పేద ప్రజలను దర్శించుచుంటిమి. మేము కుటుంబముగా మా సంపాదనను దేవుని పరిచర్యకొరకు ఖర్చు పెట్టుచుంటిమి దీని కారణముచేత కొన్ని సందర్భములలో ఆకలి ద్వార వెళ్లవలసియుండేది.





నేను అక్కోర్డియన్‌ను ( సంగీత సాధనము) వాయించు అలవాటును కలిగియుండేవాడిని, ఇంటి యజమానులు నేను సంగీతమును వాయించుటను ఇష్టపడేవారు కాదు ఏలయనగా నీవు సంగీతమును వాయిస్తే మా దేవతలు పని చేయనివారుగా ఉండిపోతారు అని చెప్పేవారు. నేనైతే ఆ సాధనముతో ప్రభువైన యేసుక్రీస్తును మహిమపరచుచు ఉండేవాడను. కాబట్టి ఇంటియజమానులు నేను నివాసమును మరియు సంఘమును మార్చుకోవాలని నన్ను బలవంతము చేశారు. ఇది అనేకసార్లు జరిగినది. వేరే ప్రదేశమునకు మార్చుకోమని నాకు చెప్పేవారు.



***

7వ పేజి తరువాయి భాగము.

హెబ్రీ పుస్తకములో 12 : 1వ వచనములో మనము ఈ విధముగా చదువుకుంటాము. ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించి యున్నందున మనము కూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. నేను ఉద్ధేశపూర్వకముగానే కింగ్ జేమ్స్ వర్షన్‌ని ఎన్నుకున్నాను. భారము అను మాట ఇక్కడ ఉపయోగించబడినది. మనము యేసువైపు చూచుచూ పరుగెత్తుచున్నట్లయితే మనము సుళువుగా పరుగుపందెములో పరుగెత్తగలము మరియు దానిని ముగించగలము. పరుగుపందెములో పరుగెత్తు ఒక క్రీడాకారుడు సాధారణ వస్త్రములను ధరించువాడై యుంటాడు. ఫుల్ సూట్‌ను ధరించుకొని క్రీడాకారుడు పరుగెత్తడాన్ని మనము చూడము. అటువంటి వస్త్రములు అతని వేగమును ఆటంకపరస్తుంది మరియు అతడు ఎన్నటికిని పరుగుపందెపు గీతను దాటలేడు. కాబట్టి హెబ్రీ గ్రంథకర్త మనకు సూచించునదేమనగా సుళువుగా చిక్కుల బెట్టు పాపమును మరియు ప్రతి భారమును విడిచిపెట్టుము - ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి,దూషణ, సమస్తమైన దుష్టత్వము అను వీటిని విడిచిపెట్టి దయ,కరుణ మరియు క్షమించు ఆత్మ అను మొదలగువాటిని అనుసరించాలి. పాతనిబంధన హీరోలకు అదనముగా మనలను ప్రోత్సహించుటకు ఆధునిక కాలములో కూడ హీరోలు ఉన్నారు. వారెవరనగా- సాధు సుందర్ సింగ్, జిజెన్‌బాల్గ్, పండిత రామభాయ్, విలియమ్ కేరి, బిషప్ వి.యస్. అజర్యా మరియు గ్రాహం స్టైయిన్స్ అను మొదలగువారు పరుగు పందెములో చక్కగా పరుగెత్తారు, మన మాతృభూమిలో సేవచేసి మనకొరకు మరణించారు భారతీయులుగా.

మనము ఈ 2023వ సంవత్సరమును నూతన తీర్మానములతో ప్రారంభము చేశాము. కాబట్టి ఈ ప్రతి భారమును మనము తీసివేసుకొని మన క్రైస్తవ యాత్రను విజయవంతముగా ముగించుకొని ముగింపులో పౌలు గారితో కలసి ధైర్యముగా నేను నా పరుగును కడముట్టించితిని అని ధైర్యముగా చెప్పువారము అగుదుము గాక.


## కావలయును

మేము క్రింద తెలియపరచిన ఉద్యోగులను అనగా మంచిదృష్టి మరియు పరిచర్య కొరకు సమర్పణ కలిగినవారిని అక్కఅగా కలిగి యున్నాము

కంప్యూటర్ జ్ఞానముతో కార్యాలయ ఉద్యోగస్థులు

- ముద్రణాయంత్రము మరియు కార్యాలయమునకు సహకారులు
- కార్యాలయమును నిర్వహించు సూపర్‌వైజర్లు
- ఆడియో వీడియో టెక్నిషియన్లు
- మెట్రిక్యులేషన్ పాఠశాల హెడ్‌మాస్టర్
- అసిస్టెంట్ కాపరులు
- సువార్తికులు
- బైబిల్ కళాశాల ప్రిన్సిపాల్ (అకాడమిక్స్)
- సెక్యూరిటి సిబ్బంది
- డ్రైవర్లు

దయచేసి సంప్రదించుము.
**ప్రతిధ్వనించుపిలుపు**
సెల్ 9841071858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

ఇకమీదట నా కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది, ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికి అనుగ్రహించును. ( 2 తిమోతి 4:7,8) ( యన్. ఐ. వి).

ఈ నూతన సంవత్సర తీర్మానముల విషయమై ఆలోచించుము, ప్రార్థించుము, వాటిని మీ జీవితములోనికి తీసుకొని తక్కువ భారముతో ముందుకు కొనసాగుము. 2023వ నూతన సంవత్సరపు శుభాకాంక్షలను మీకు తెలియజేయుచున్నాము, దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక.

************

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### 2. Bank : ICICI Bank

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### 3. Bank : State Bank of India

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-    జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**

on 6th JANUARY, 2023

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**